



RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 28 ఆదివారం సంపుటి : 28 సంచిక : 95

# సంక్షేమ రథసారథి జగనన్న ను మరోసారి ముఖ్యమంత్రి చేద్దాం

## - ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు





అగ్ని న్యూస్, మార్కాపురం: సంక్షేమ పథకాలు అమలు చేసి,పేద ప్రజల పక్షాన నిలబడిన ప్రజల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి గా చేయడం కోసం మనమంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోరారు. శనివారం ఆయన జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి తో కలిసి తర్లుపాడు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా పాలన సాగించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుంది అని అన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందేలా చర్యలు తీసుకున్న ప్రజల

2 లో

## ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో

# టీడీపీ జెండా ఎగరవేస్తున్నాం

## - ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలం లోని మల్లవరం గ్రామంలో బాబు సూరిటి భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కు పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే ఎరిక్షన్ బాబు అంటూ నినాదాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వీధికి వెళ్ళిన ఏ గడపగడపకు వెళ్లిన ప్రతి అక్కను చెల్లిని అవ్వ తాతలను పలకరించిన ప్రేమ ఆప్యాయతలతో పలకరిస్తూ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి సైకిల్ మా ఓటు వేస్తామని వారు నా భుజం తట్టి భరోసాను ఇచ్చారని ఇది నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని సంఘటనని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ద్రోహం చేసిన జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు చరమ గీతం పాడేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని జనం అంటున్నారు అని అన్నారు.

2 లో

## యర్రగొండపాలెం మండలం లో

# టీడీపీ కి భారీ షాక్

## - గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తిరిగి వైసీపీలో చేరిన 20 టీడీపీ కుటుంబాలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం మండలం బాయి పెంట, గాంధీ నగర్,శాంతి నగర్ గ్రామాల్లో 20 టీడీపీ కుటుంబాలు తిరిగి వైసీపీలోచేరాయి. యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి చంద్రశేఖర్ వీరిని పార్టీ కండువా కప్పి వైసీపీలోకి

2 లో

# సంక్షేమ రథసారధి జగనన్న ను మరోసారి ముఖ్యమంత్రి చేద్దాం

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో జగనన్న పేద ప్రజల పక్షాన నిలిచి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నాడని తెలిపారు. మార్కాపురం ఎమ్మెల్యే గా అన్నా రాంబాబు ను, ఒంగోలు ఎంపీ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు గెలిపించక పోతే చస్తా అంటూ నన్ను ఓడించడం ఎవడబ్బ తరం కాదు అని ప్రగల్భాలు పలకడం ఏమిటని ప్రశ్నించారు. ప్యాకేజీ తీసుకుని నాలుగు సంవత్సరాలుగా స్వంత పార్టీని మోసం చేసిన వారు నా గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని అన్నారు. అన్నా రాంబాబు ప్రచారానికి తర్లుపాడు మండలం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచారం లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పీటీసీ వెన్నా ఇందిరా,మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, నాయకులు సుబ్బారెడ్డి, రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరవేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

గత ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి ప్రజల రక్తాన్ని తాగారని , ఒక చేతిలో రూపాయి మీకు ఇస్తూ మరో చేతితో ఐదు రూపాయలు మీ దగ్గర తీసుకుంటున్న తెలివిగల వ్యక్తి ఈ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి తథ్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, జిల్లా సాంస్కృతి విభాగా జిల్లా అధ్యక్షులు వెన్న. బోడీరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి .,మాజీ అధ్యక్షులు వెన్న వెంకట రెడ్డి,గుమ్మ గంగరాజు.దొడ్డ భాస్కర్ రెడ్డి,జడ్డ రవి. ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు నక్క శ్రీను. లింగాల అబ్రహం.చిన్న శేషు,దుగ్గెంపూడి మల్లారెడ్డి దుగ్గెంపూడి కొండారెడ్డి, వెన్న వెంకట్రెడ్డి. వెన్న సుబ్బారెడ్డి. తెలుగుదేశం,జనసేన, బి జె పి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం మండలం లో టీడీపీ కి భారీ షాక్

ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. మ్యానిఫెస్టో చూశాక ప్రతిపక్ష నాయకులకు మాటలు రావడం లేదు అని అన్నారు.




# చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




## - కమిషనర్ శ్రీనివాసరావు

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలో పెద్ద కూరగాయల మార్కెట్, కుమ్మరాంకట్ట, రైల్వే స్టేషన్ వద్ద నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలోని ప్రధాన కూడళ్ల లో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, కావున ప్రజలందరూ వినియోగించు కోవాలనీ కమిషనర్ కోరారు.

# పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

## - గిద్దలూరు పట్టణంలో ముమ్మరంగా ముత్తుముల ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్,గిద్దలూరు: పేద,బడుగు,బలహీనవర్గాల ప్రజలకు సంక్షేమం అందాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమనీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆయన ఎండను సైతం లెక్క చేయకుండా ఉదయం, సాయంత్రం ప్రజలను పట్టణ కలుసుకొని తనకు మద్దతు తెలియజేయాలని ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని రాచర్ల గేట్ వద్ద నుండి మార్కెట్ యార్డ్ వరకు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు పై జీవనోపాధి కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడుతూ వారి స్థితిగతులను తెలుసుకొని, నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాలను గుర్తు చేస్తూ, టిడిపి, జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కుంటుపడిందని, చిరు వ్యాపారస్తుల జీవనం మరింత కష్టంగా మారిందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో చిరు వ్యాపారస్తులకు సబ్సిడీ రుణాలను అందిస్తే, వైసిపి ప్రభుత్వం ఒక్క సబ్సిడీ రుణం కూడా అందించలేదని అన్నారు. తెలుగుదేశం పేదల ప్రభుత్వమని, వైసీపీ పేదల వ్యతిరేక ప్రభుత్వం అనీ అన్నారు. తాను గిద్దలూరు పట్టణంలో ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో స్థానికంగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తాటిపర్తి కుటుంబ సభ్యుల ముమ్మర ప్రచారం



అగ్ని న్యూస్,దోర్నాల: యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మేజర్ పంచాయితీ ఐనముక్కల, మాలపాలెంలో నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్, వదినమ్మ వనజలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండల ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు గడప గడపకు తిరుగు తుఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని, వైఎస్. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఒక ఓటు,తాటిపర్తి చంద్రశేఖర్ కు ఒక ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

## మా మామయ్యను అఖండ మెజారిటీతో గెలిపించండి

### - అన్నా రాంబాబు కోడలు అనూష





అగ్ని న్యూస్, పొదిలి: వచ్చే నెల 13 న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మా మామయ్య అన్నా రాంబాబు ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోడలు అన్నా అనూష ప్రజలకు విజ్ఞప్తి చేశారు శనివారం మండలంలోని పడమటిపాలెం, మసీద్ తోటలో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు మ.రాబోయే ఎన్నికల సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మహిళా నాయకులు షేక్ నూర్జహాన్,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఆమంచి నామినేషన్ ఆమోదం



అగ్ని న్యూస్, చీరాల: చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్ ఎట్టకేలకు ఓకే అయింది.చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి సూర్య నారాయణరెడ్డి శనివారం ఆ నామినేషన్ ను ఆమోదించారు. ఆమంచి కృష్ణమోహన్ కు రూ.4.63 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నట్లు పలువురు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో ఆమంచి నామినేషన్ ను ఆర్ఓ పెండింగ్లో ఉంచారు. శనివారం విద్యుత్ బకాయిలపై ఆమంచి వివరణ ఇవ్వడంతో నామినేషన్ ఆమోదించారు.

## తర్లుపాడు లో అన్నా కు బ్రహ్మరథం



అగ్ని న్యూస్, మార్కాపురం: నియోజకవర్గం లోని తర్లుపాడు లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి నేతృత్వంలో అన్నా రాంబాబు ను, జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ని భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తర్లుపాడు లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ మంచి తనం, జనాలతో కలిసి పోయె అన్నా రాంబాబు ను ఎమ్మెల్యే గా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఎంపీ గా గెలిపించి,మన ప్రియతమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పీటీసీ వెన్నా ఇందిరా, రాష్ట్ర నాయకులు వెన్నా హనుమారెడ్డి,మండల నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి,గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని అనుసరించాలి - ఎస్పీ సుమిత్ సునీల్

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



అగ్ని న్యూస్, కంభం: సాధారణ ఎన్నికలలో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని  జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ పిలుపునిచ్చారు. త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో శనివారం కంభం, బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాలలో జిల్లా ఎస్పీ సందర్శించి ప్రజలకు ఓటు హక్కు వినియోగ అవశ్యకత వివరించారు. నియమావళి పట్ల ఎన్నికలలో ప్రజల పాత్ర అనే విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికలను నియమావళి పట్ల పౌరులు అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా స్వేచ్ఛగా నిర్వహించడంలో ఓటర్లు తవం వంతు పాత్ర పోషించాలని కోరారు. ఎన్నికలవేళ శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పోలీసులు రక్షణ భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయమన్నారు. ఎవరైనా ఓటర్లను మభ్య పెట్టిన,అల్లర్లు సృష్టించిన, ప్రజలను ఇబ్బందుల గురిచేసిన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి బాలసుందరం, కంభం సిఐ రామకోటయ్య, ఎంపీడీవో టీ పార్వతి,మండల తహసిల్దార్ బి పద్మావతి,బేస్తవారిపేట ఎస్సై బి నరసింహారావు, కంభం ఎస్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ఉపయోగించుకోండి

## - కలెక్టర్ దినేష్ కుమార్





అగ్ని న్యూస్, ఒంగోలు: వచ్చే నెల 13 న జరిగే ఎన్నికల్లో అర్హులందరూ తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి .ఏ.ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగం, దాని ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం కొత్తపట్నం మండలంలోని పల్లెపాలెం బీచ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని కలెక్టర్ చెప్పారు. అందుకే జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు (స్వీప్) నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్లు పైబడిన వృద్ధులకు హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని కూడా ఎన్నికల సంఘం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని స్థానికుల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ప్రాధాన్యత వివరించేలా బీచ్ లో ఏర్పాటు చేసిన సైకత శిల్పం, సెల్ఫీ పాయింట్ స్థానికులను, పర్యాటకులను ఆకట్టుకుంది సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫొటో దిగి త్రివర్ణ పతాక రంగులను పోలిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్లు బి.రవి, జ్యోతి, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖరరెడ్డి, ఆర్.డి.ఓ, ఒంగోలు రిటర్నింగ్ ఆఫీసర్ జి.వి. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)